18-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన ఆజ్ఞాకారీ పిల్లలూ - మీరు సదా అతీంద్రియ సుఖంలో ఉండాలి, ఎప్పుడూ ఏడవకూడదు ఎందుకంటే మీకిప్పుడు ఉన్నతోన్నతమైన తండ్రి లభించారు"

ప్రశ్న:- గోప-గోపికలైన మీ అతీంద్రియ సుఖం గురించి గాయనం ఉంది కానీ దేవతలది లేదు, ఎందుకు?

జవాబు:- ఎందుకంటే మీరు ఇప్పుడు ఈశ్వరుని సంతానంగా అయ్యారు. మీరు మనుష్యులను దేవతలుగా తయారుచేసేవారు. ఎప్పుడైతే దేవతలుగా అయిపోతారో, అప్పుడు మళ్ళీ దిగడం ప్రారంభిస్తారు, డిగ్రీ తగ్గిపోతూ ఉంటుంది, అందుకే వారి సుఖానికి గాయనం లేదు. పిల్లలైన మీ సుఖాన్నే గాయనం చేస్తారు.

గీతము:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు... (ముఝ్ కో సహారా దేనే వాలా...)

ఓంశాంతి. ఇది ఒక్కరు చెప్పారా లేక ఇద్దరు చెప్పారా? ఎందుకంటే తండ్రి కూడా ఉన్నారు, అలాగే దాదా కూడా ఉన్నారు. కనుక ఈ ఓంశాంతి ఎవరు చెప్పారు? ఇరువురూ చెప్పారని అనాలి, ఎందుకంటే ఇద్దరు ఆత్మలు ఉన్నారని మీకు తెలుసు. ఒకరు ఆత్మ, ఇంకొకరు పరమ ఆత్మ. వీరందరినీ జీవాత్మలని అంటారు. ఆత్మలైన మీరు కూడా ఇక్కడకు పాత్రను అభినయించడానికి వచ్చారు. ఇతర ధర్మాల విషయమే లేదు. బాబా భారత్ లోనే వస్తారు. భారత్ యే వారి జన్మ స్థలము. శివజయంతిని కూడా జరుపుకుంటారు, కానీ వారు ఎప్పుడు మరియు ఎలా వస్తారు అనేది ఎవ్వరికీ తెలియదు. శివ్ అని అయితే నిరాకారుడినే అంటారు. వారికి పూజ కూడా జరుగుతుంది. శివజయంతిని కూడా జరుపుకుంటారు. ఏదైతే గడిచిపోయిందో, దానిని జరుపుకుంటారు. కానీ వారు ఎప్పుడు వచ్చారో, ఏం చేసి వెళ్ళారో తెలియదు. ఇప్పుడు పిల్లలైన మీకైతే అంతా తెలుసు. ఇలా ఎవరి రాత్రిని జరుపుకుంటున్నారని మీరు ఎవరినైనా అడగవచ్చు. మందిరాలకు వెళ్ళి అడగండి - వీరు ఎవరు? వీరి రాజ్యం ఎప్పుడుండేది? పరమపిత పరమాత్మతో మీకు ఏం సంబంధముంది? వారితో ఎవరికి సంబంధముంది? అందరికీ సంబంధముందని తప్పకుండా అంటారు. వారు సర్వుల పరమపిత కనుక తప్పకుండా తండ్రి నుండి అందరికీ సుఖం యొక్క వారసత్వం లభిస్తూ ఉండవచ్చు. ఈ సమయంలో దుఃఖపు ప్రపంచముంది. కొత్త ఆవిష్కరణలను చేస్తారు కానీ రోజు రోజుకు దుఃఖపు కళలైతే పెరుగుతూనే ఉంటాయి ఎందుకంటే ఇప్పుడు దిగే కళ కదా. ఎన్ని ఆపదలు వస్తూ ఉంటాయి. మనుష్యులైతే దుఃఖాన్ని చూడాల్సిందే. ఎప్పుడైతే అతి దుఃఖం కలుగుతుందో, అప్పుడు ఆర్తనాదాలు చేయడం మొదలుపెడతారు, అప్పుడే తండ్రి వస్తారు. ఈ సమయంలో మనుష్యమాత్రులందరూ పతితంగా ఉన్నారు, అందుకే దీనిని వికారీ ప్రపంచమని అంటారు. అక్కడ సత్యయుగంలో దుఃఖము ఉండనే ఉండదు. ఇది తయారైన డ్రామా అని పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు. ఈ సమయంలో అందరూ రావణునికి అనగా 5 భూతాలకు వశమై ఉన్నారు. ఇతడే శత్రువు. దుఃఖపు కళలు కూడా ఉంటాయి కదా. ఇప్పుడైతే చాలా తమోప్రధానంగా అయిపోయారు ఎందుకంటే అందరూ విషం ద్వారా జన్మిస్తారు. అక్కడ విషము ఉండనే ఉండదని ప్రపంచానికైతే తెలియదు. అటువంటప్పుడు అక్కడ పిల్లలు ఎలా జన్మిస్తారని అడుగుతారు. వారికి చెప్పండి, మీరు మొదట తండ్రిని తెలుసుకోండి, వారి నుండి వారసత్వాన్ని తీసుకోండి. ఇకపోతే, అక్కడి ఆచార వ్యవహారాలు ఏవి ఉంటే, అవే నడుస్తాయి. మీకు ఎందుకు ఈ సంశయం కలుగుతుంది. ఎవరో ప్రశ్న అడిగారు, శివబాబా ఇక్కడ ఉన్నప్పుడు, మరి అక్కడ మూలవతనంలో ఆత్మలుంటాయా? తప్పకుండా ఉంటాయి. ఇక్కడ వృద్ధి జరుగుతూ ఉంటుంది కావున అక్కడ ఆత్మలు ఉన్నట్లు కదా. కానీ మొట్టమొదటి ముఖ్యమైన విషయమేమిటంటే - తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయాలి. ఈ విషయాలతో మీకు ఏం సంబంధముంది. మీ జ్ఞాన నేత్రం ఎప్పుడైతే తెరుచుకుంటుందో, అప్పుడిక అడగడానికి ఇంకే ప్రశ్న ఉండనే ఉండదు. తండ్రి అంటారు, నన్ను స్మృతి చేయండి మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి. కేవలం ముక్తిని పొందాలనుకుంటే మన్మనాభవ. రాజ్యం కావాలనుకుంటే మధ్యాజీ భవ.

మనల్ని చదివించేవారు ఎవరు అనేది పిల్లలైన మీకు తెలుసు. ఈ చైతన్యమైన డిబ్బీలో చైతన్యమైన వజ్రము కూర్చుని ఉన్నారు. వారు సత్యమైన బాబా కూడా, పరమ ఆత్మనే శరీరం ద్వారా మాట్లాడుతారు. ఎవరైనా మరణిస్తే, వారి ఆత్మను పిలవడం జరుగుతుంది. ఆ సమయంలో, మా తండ్రి ఆత్మ వచ్చింది అని భావిస్తారు. అప్పుడు ఇద్దరు ఆత్మలు ఉన్నట్లు. ఆ ఆత్మ వచ్చి వాసన తీసుకుంటుంది. వాస్తవానికి ఇదంతా డ్రామా. కానీ ఎంతైనా భావనకు ఫలం లభిస్తుంది. ఇంతకుముందైతే బ్రాహ్మణులలో కొంత శక్తి ఉండేది, ఆత్మలు వచ్చి మాట్లాడేవారు. వారికి ఇష్టంగా తినిపించడం జరిగేది.

వారు ఆత్మ అనే జ్ఞానమైతే ఉండేది కాదు. ఆత్మ అయితే వాసన తీసుకుంటుంది, బాబా అయితే వాసన కూడా తీసుకోరు ఎందుకంటే వారు అభోక్త. ఆత్మ అయితే అనుభవిస్తుంది. బాబా అంటారు, నేను అభోక్తను. ఆత్మ అయితే వాసనకు బానిస అవుతుంది. నేను బానిసను కాను. నాతో యోగం జోడించడంతో మీ వికర్మలు దగ్ధమవుతాయి. వారికి అర్థం చేయించాలి, శివజయంతిని జరుపుకుంటారు. శివుడైతే నిరాకారుడు. ఆత్మకు కూడా జయంతి ఉంటుంది. ఆత్మ శరీరంలోకి వచ్చి ప్రవేశిస్తుంది. శివుడే పతితపావనుడు, మీరు వచ్చి ఈ రావణుని దుఃఖాల నుండి విముక్తులుగా చేయండి అని వారినే ఆహ్వానిస్తారు. ఈ సమయంలో 5 వికారాలు సర్వవ్యాపిగా ఉన్నాయి. సగం-సగం కదా. ఎప్పుడైతే రావణ రాజ్యం ప్రారంభమవుతుందో, అప్పుడు ఇతర ధర్మాలు వస్తాయి. అందరికీ తమ-తమ పాత్రను అభినయించడానికి రావాల్సి ఉంటుంది. నేను రావడమే ఇక్కడకు వస్తాను. ఈ చైతన్య డిబ్బీలో గవ్వ నుండి వజ్రంగా తయారుచేసే తండ్రి కూర్చుని ఉన్నారని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. వారే సత్-చిత్-ఆనంద స్వరూపుడు, జ్ఞాన సాగరుడు. తండ్రి స్మృతినిప్పించినప్పుడు స్మృతి చేస్తారని, మళ్ళీ మర్చిపోతారని ఇప్పుడు మీకు తెలుసు. ఎందుకంటే ఆ పోప్ మొదలైనవారు ఎవరైతే ఉన్నారో, వారికైతే చైతన్యమైన శరీరముంది. వారు ప్రఖ్యాతి చెందినవారు. వారికి ఎంత మహిమ జరుగుతుంది. ఇక్కడైతే వీరు ఈ డిబ్బీలో దాగి ఉన్న వజ్రము. వారు ఒక్కసారి మాత్రమే వస్తారని ఎవ్వరికీ తెలియనే తెలియదు. బాబా వీరిలో కూర్చున్నారని పిల్లలకైతే తెలుసు. వీరు మన సత్యమైన బాబా, సత్యమైన టీచరు కూడా. ఇది పాఠశాల కదా. మీలో కూడా కొందరు మర్చిపోతారు. నడవడిక ద్వారా అంతా తెలిసిపోతుంది. కొందరు పిల్లలైతే, కొద్దిగా పరీక్ష తీసుకోవడంతోనే కింద పడిపోతారు. లేకుంటే ఏం తినిపించినా సరే, కొట్టినా లేక ప్రేమించినా సరే, మీతోనే ఉంటామని పిల్లలు అనాలి. సుపుత్రులైన పిల్లలైతే ఆజ్ఞాకారులుగా ఉంటారు. బాబా అంటారు, పిల్లలూ, ఎప్పుడూ కూడా ఏడవకూడదు. మీ తండ్రి మరియు ప్రియతముడు ఇంత పెద్దవారు, వీరికి చెందినవారిగా అయి మళ్ళీ మీరు ఏడుస్తారా! మీ పెద్ద తండ్రినైన నేను కూర్చుని ఉన్నాను. మాయ ముక్కు పట్టుకుంటే మీరు ఏడుస్తారు. అతీంద్రియ సుఖం గురించి గోప-గోపికలను అడగండి అని గాయనం కూడా ఉంది. కానీ మాయ మరపింపజేస్తుంది. తండ్రిపై త్యాగం చేయాలి, బలిహారమవ్వాలి అని లోలోపల గుర్తుంటే సంతోషముంటుంది. బాబా సత్యాతి-సత్యమైన ఇంద్రుడని పిల్లలైన మీకిప్పుడు తెలుసు. నీటి వర్షాన్ని కురిపించే ఆ ఇంద్రుడు కాదు. వీరు జ్ఞాన ఇంద్రుడు. ఇంద్రధనస్సు వెలువడుతుంది, అందులో రంగులైతే చాలా ఉంటాయి కానీ ముఖ్యంగా మూడు ఉంటాయి. బాబా మిమ్మల్ని ఈ సమయంలో త్రికాలదర్శులుగా చేస్తారు. త్రికాలదర్శులు అనగా ఆదిమధ్యాంతాలు తెలిసినవారు అనగా స్వదర్శన చక్రధారులు, 3 కాలాలు తెలిసినవారు. ఈ విషయాలను మీకు మీరు అన్వయించుకుంటారు. ఇది ఇంద్ర సభ అని పిల్లలైన మీకు తెలుసు. అందుకే, బాబా రాస్తూ ఉంటారు, ఏ వికారులు, అపవిత్రమైనవారు నా సభలో ఉండకూడదు. మీరు కూడా జ్ఞాన నాట్యం చేసే దేవదూతలు. జ్ఞాన ఇంద్రుడు దేవదూతలకు ఇచ్చే ఆజ్ఞ ఏమిటంటే - ఏ వికారీ వ్యక్తిని ఇక్కడకు తీసుకురాకూడదు. పిల్లలైన మీ వద్దకు వికారులే నిర్వికారులుగా అయ్యేందుకు వస్తారు. కానీ నా సభలోకి తీసుకురాకూడదు. నియమాలు కూడా ఉన్నాయి కదా. వాస్తవానికి, నేను ఇక్కడ చాలా మందితో మాట్లాడుతాను. నిజాయితీపరులు, సుపుత్రులు అయిన మంచి పిల్లలైతే ప్రేమ కలుగుతుంది. ఎలాగైతే గాంధీ పట్ల అందరికీ ప్రేమ ఉంది, మంచి పని చేసారు కదా. ఈ తయారై తయారుచేయబడిన డ్రామాను కూడా అర్థం చేసుకోవాలి, ఇది అదే విధంగా రిపీట్ అవుతుంది. ఎవరి దోషము లేదు. రావణుడైతే అందరినీ భ్రష్టాచారులుగా చేసేదే ఉంది. ఈ విషయాలన్నీ పిల్లలైన మీకు మాత్రమే తెలుసు, ఇతరులకేమి తెలుసు. పతితపావన అని అంటారు. ఏమీ అర్థం చేసుకోరు. కల్పక్రితం కూడా బాబాకు సహాయం చేసినవారైతే మీరే. మేము ఈ రాజ్యాన్ని ఎలా తీసుకున్నాము అనేది సత్యయుగంలో ఏమైనా తెలుస్తుందా.

ఈ అనంతమైన తండ్రి ఎంత గొప్ప ఆసామి అనేది ఇప్పుడు మీకు తెలుసు. తండ్రే భారత్ ను గవ్వ నుండి వజ్రంలా తయారుచేస్తారు. స్వర్గంలో ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మమే ఉండేది. ఇప్పుడు మళ్ళీ దాని స్థాపన జరుగుతూ ఉంది. మొత్తం ప్రపంచంలో శాంతిని స్థాపన చేయడము - ఇది పరమపిత పరమాత్ముని బాధ్యత. ఆ తండ్రే వచ్చి అందరినీ సనాథులుగా తయారుచేస్తారు. మీరు అనాథలుగా ఎందుకు అయ్యారో అర్థం చేయిస్తారు. రావణ రాజ్యం ఎప్పటి నుండి ప్రారంభమయ్యిందో మీకు తెలియదు. రావణుని బొమ్మను తయారుచేసి కాలుస్తూ ఉంటారు. ఈ సమయంలో భక్తి మార్గం దిగేకళలో ఉంది. రామరాజ్యమని సత్యయుగాన్ని అంటారు. మీరు ఈ సమయంలో ఈశ్వరీయ సంతానము ఎందుకంటే కళలు తగ్గిపోతూ ఉంటాయి. ఈ సమయంలో మీలో చాలా రాయల్టీ ఉండాలి. మీరు మనుష్యులను దేవతలుగా తయారుచేసేవారు. గోప-గోపికల అతీంద్రియ సుఖమే గాయనం చేయబడింది. అతీంద్రియ సుఖం గురించి లక్ష్మీ-నారాయణులను అడగండి అని ఎప్పుడూ అనలేదు, గోప- గోపికల కోసం అన్నారు ఎందుకంటే వారు ఈశ్వరీయ సంతానము. దేవతలుగా అవుతారు, తర్వాత డిగ్రీ తగ్గిపోతుంది. రాజులు ఎంత ఆడంబరముగా జీవిస్తారు. కానీ

అందరూ తమోప్రధానంగానే ఉన్నారు.

మీ వద్ద ఉన్న చిత్రాలలో బ్రహ్మ చిత్రాన్ని చూసి చాలామంది మనుష్యులు తికమకపడతారు. పిల్లలైన మీ వద్ద లక్ష్మీ-నారాయణుల చిత్రము, ఒకటి త్రిమూర్తి సహితంగా ఉంది, ఒకటి త్రిమూర్తి లేకుండా కూడా ఉంది, అందులో కేవలం శివుడిని చూపించారు, కనుక రెండింటినీ పెట్టుకోవాలి. ఒకవేళ బ్రహ్మ గురించి ఏమైనా అంటే, వారిని అడగండి - ఎవరి శరీరంలోకి రావాలి. బ్రహ్మ-సరస్వతులే లక్ష్మీ-నారాయణులుగా అవుతారు. తప్పకుండా బ్రహ్మ తనువులోనే రావాలి, అప్పుడే బ్రాహ్మణులు జన్మిస్తారు. లేకుంటే ఇంతమంది పిల్లలు ఎలా జన్మించగలరు? ఈ బ్రహ్మ పిల్లలే బ్రహ్మకుమార-కుమారీలు. మీరు కూడా బ్రహ్మకుమార-కుమారీలే. ప్రజాపిత లేకుండా సృష్టిని ఎలా రచిస్తారు. ఇప్పుడు ఈ కొత్త సృష్టిని రచిస్తున్నారు. మీరు కూడా అదే కానీ మీరు అంగీకరించరు. ఒకవేళ ఇప్పుడు బ్రాహ్మణులుగా అవ్వకపోతే, దేవతలుగా కూడా అవ్వలేరు. ఎవరికైతే అంటు కట్టవలసి ఉంటుందో, వారే ఇక్కడకు వస్తారని కూడా తెలుసు. తండ్రి ఎంత బాగా అర్థం చేయిస్తారు. బాబాకు ప్రతి ఒక్కరి అవస్థ గురించి కూడా తెలుసు. కొందరు ఏదో ఒక వస్తువు కోసం ఆకలితో ఉన్నారు, కొందరు ఫ్యాషన్ యొక్క ఆకలితో ఉన్నారు. బాబాను వచ్చి అడగండి - బాబా, మేము సరిగ్గా నడుస్తున్నామా? మా ఈ విషయము తప్పా లేక ఒప్పా? ఇలా అడిగినా, వీరికి భయముంది అని అర్థమవుతుంది. చూడండి, గాంధీజీకి అందరూ ఎంత సహాయాన్ని అందించారు కానీ వారు స్వయం తినలేదు, అంతా దేశం కోసమే చేసారు. ఆ గాంధీ అయితే ఎంతైనా మనిషే, వీరైతే అనంతమైన బాబా. శివబాబా అయితే దాత, అంతా పిల్లల కోసమే చేస్తారు. మీరు ఒక్క రూపాయి ఎందుకు ఇస్తారు అని అడుగుతారు. 21 జన్మల వారసత్వాన్ని పొందడానికి శివబాబాకు ఇస్తాము అని అంటారు. నేను ఇచ్చాను అని ఎవరూ అనుకోకూడదు, నేనైతే 21 జన్మల వారసత్వాన్ని తీసుకుంటాను. బాబా అయితే పేదల పెన్నిధి. 21 జన్మల వారసత్వాన్ని ఇస్తారు, ఇది బుద్ధిలో ఉండాలి. అంతా పిల్లలకే ఉపయోగపడుతుంది. గాంధీ కూడా కార్యంలో వినియోగించేవారు. తన కోసం ఏమీ పోగు చేసుకోలేదు. తన వద్ద ఏదైతే ఉందో, అదంతా కూడా ఇచ్చేసారు. ఇచ్చేవారు ఎప్పుడూ స్వయం పోగు చేసుకోరు. సన్యాసులు వదిలి వెళ్ళిపోతారు, మళ్ళీ వచ్చి పోగు చేసుకుంటారు. వారి వద్దనైతే చాలా ధనముంది, ఎన్నో ఫ్లాట్లు ఉన్నాయి. వాస్తవానికి సన్యాసులకు చేతిలో ఒక్క పైసా కూడా ఉండకూడదు. నియమము అలా ఉంది. వారు ఎప్పుడూ దానీలుగా అవ్వలేరు. మీరైతే తండ్రి సలహాపై నడుచుకోవాలి. బాబా, ఇదంతా మీదే. మీరు ఎలా చెప్తే, అలా కార్యంలో ఉపయోగిస్తాము. బాబా డైరెక్షన్లు ఇస్తూ ఉంటారు. పిల్లలు అమలుపర్చాలి. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అడుగడుగునా తండ్రి సలహాపై నడుచుకోవాలి. పూర్తి-పూర్తిగా బలిహారమవ్వాలి. ఎక్కడ కూర్చోబెట్టినా, ఏం తినిపించినా... ఇలా ఆజ్ఞాకారులై ఉండాలి.

2. తమ నడవడికను చాలా రాయల్ గా, ఉన్నతంగా ఉంచుకోవాలి, మనం ఈశ్వరీయ సంతానము కనుక చాలా రాయల్టీతో నడుచుకోవాలి, ఎప్పుడూ ఏడవకూడదు.

వరదానము:- సాధారణ జీవితంలో భావన యొక్క ఆధారముపై శ్రేష్ఠ భాగ్యాన్ని తయారుచేసుకునే పదమాపదమ భాగ్యవాన్ భవ

బాప్ దాదాకు సాధారణ ఆత్మలే ఇష్టము. స్వయంగా తండ్రి కూడా సాధారణ తనువులో వస్తారు. ఈనాటి కోటీశ్వరుడు కూడా సాధారణమైనవారు. సాధారణ పిల్లలలో భావన ఉంటుంది మరియు తండ్రికి భావన గల పిల్లలు కావాలి, దేహ-భానం కలవారు కాదు. డ్రామానుసారంగా సంగమయుగంలో సాధారణంగా అవ్వడం కూడా భాగ్యానికి గుర్తు. సాధారణ పిల్లలే భాగ్యవిధాత తండ్రిని తమవారిగా చేసుకుంటారు, అందుకే ''భాగ్యంపై నాకు అధికారముంది'' అని అనుభవం చేస్తారు. ఇటువంటి అధికారులే పదమాపదమ భాగ్యవాన్ గా అవుతారు.

స్లోగన్:- సేవలలో హృదయం విశాలంగా ఉన్నట్లయితే, అసంభవ కార్యం కూడా సంభవమైపోతుంది.